


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 23 జూన్ 2025 - పేజీలు 8


గుంటూరు గుంటూరు మధ్య జాతీయ రహదారిపై కాజ వద్ద ఉన్న టోల్‌ప్లాజా వాహనదారుల సహనానికి పరీక్ష పెడుతోంది. అక్కడ ఉన్న సిబ్బంది సరిగా వ్యవహరించకపోవడంతో వాహనాల రాకపోకలకు తరచూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక్కొక్కసారి పది నుంచి 15 నిమిషాలు అక్కడ ఆగాల్సిందే.వాహనదారులు కేవలం 10 సెకన్లలో టోల్‌ప్లాజా దాటాల్సి ఉండగా. నిర్లక్ష్యం వల్ల తరచూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఫాస్టాగ్ రీడింగ్‌లో సమస్యల వల్ల ఎవరైనా సరే పది నిమిషాలు నిరీక్షించాల్సిందే.. బ్యారియర్ల ఊగిసలాట జరుగుతోంది. ఈ సమస్యలు కంట్రోల్ చేయాల్సిన బాధ్యత అక్కడ సిబ్బందిపై ఉంది. ప్రతి సోమవారం, శనివారం ఈ సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



కార్మికులు ఆర్తనాదాలు

- ఫాస్టింగ్ రీడింగ్‌లో సమస్యలు
- వరి వాహనమైనా అక్కడ ఆగాల్సిందే



టోల్‌ప్లాజా వద్ద బారుతుదీరిన ప్రజలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విజయవాడ-గుంటూరు మధ్య జాతీయ రహదారిపై కాజ వద్ద ఉన్న టోల్‌ప్లాజా వాహనదారుల సహనానికి పరీక్ష పెడుతోంది. వాహనదారులు కేవలం 10 సెకన్లలో టోల్‌ప్లాజా దాటాల్సి ఉండగా.. కాజా వద్ద మాత్రం ఒక్కోసారి 5 నుంచి 10 నిమిషాలు నిరీక్షించాల్సి వస్తోంది. దీని నిర్వహణలో గుత్తేదారు నిర్లక్ష్యం చూపిస్తున్నారు. కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారిపై కాజ వద్ద ఉన్న ఈ టోల్‌ప్లాజా కీలకమైంది. విజయవాడ, గుంటూరు మధ్య నిత్యం పెద్దసంఖ్యలో రాకపోకలు సాగించే వారంతా ప్లాజా మీదుగానే వెళ్తారు. అటు చెన్నై, ఇటు విశాఖ, కోల్‌కతా వైపు వెళ్లే సరకు రవాణా వాహనాలు అధికంగానే ప్రయాణిస్తుంటాయి. సగటున నిత్యం లక్ష వరకు వాహనాలు ఈ ప్లాజాను దాటి వెళ్తాయి.

ం అన్ని లైన్లలో అంతే..

కాజ టోల్‌ప్లాజాలో విజయవాడ నుంచి గుంటూరు వెళ్లే వైపు ఎనిమిది లైన్లు, గుంటూరు నుంచి విజయవాడ వెళ్తే వైపు ఎనిమిది లైన్లు ఉన్నాయి. వీటిలో చివర్లో ఉన్న ఒక్కో లైన్ నగదు వసూలు చేసి వాహనాలను పంపుతాయి. మిగిలిన ఏడేసి లైన్లు.. ఫాస్టాగ్ వాహనాల కోసం ఏర్పాటు చేసినవే. వీటిలోనే బూత్‌ల వద్ద ఉండే కెమెరాలు వాహనాల ఫాస్టాగ్‌ను వేగంగా రీడ్ చేయకపోవడంతో సమస్య తలెత్తుతోంది. సగటున 10 సెకన్లలోపే ఫాస్టాగ్ రీడై, నగదు రహిత లావాదేవి పూర్తికావాలి. కానీ వాహనదారులు సగటున 5 నుంచి 10 నిమిషాల వరకు వేచి ఉండాల్సి వస్తోంది. కొన్ని సందర్భాల్లో బూత్‌లోని సిబ్బంది వచ్చి, రీడింగ్ యంత్రంతో స్వయంగా రీడ్ చేయాల్సి వస్తోంది. అలాగే వాహనం ముందుకు వెళ్లేందుకు వీలుగా పైకి లేవాల్సిన బ్యారియర్లు కూడా సరిగ్గా పనిచేయడం లేదు. ఇవి పూర్తిగా పైకి లేవడంలేదు. తరచూ టోల్ సిబ్బంది వచ్చి, దాన్ని పైకి లేపాల్సి వస్తోంది. కొన్నిసార్లు వాహనం వెళ్తుండగానే బ్యారియర్ కింద పడుతోంది. దీనివల్ల వాహనాలు దెబ్బతినే అవకాశం ఉంది. ఇలాంటి సమస్యలు నిత్యం వాహనదారులకు ఎదురవుతూనే ఉన్నాయి



# వధే'చ్ఛగా..!

ఉమ్మడి గుంటూరు జిల్లాలో మాంసం విక్రయదారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. గుంటూరు నగరంలో అనుమతి లేని కబేళాలు వీధికొకటి అన్నట్టు.. విచ్చలవిడిగా ఏర్పాటవుతున్నాయి. అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. అక్రమ కబేళాలు వెలుస్తుంటే సంబంధిత మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారు. నిబంధనలకు నిర్వాహకులు పాతర వేస్తున్నారు. ఇక మరో విషయం ఏమిటంటే చనిపోయిన గొర్రెలు, మేకలు, పోతులను, ఇతర జంతువులను యదేచ్ఛగా కోసి మాంసాహారాలను ప్రజలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ఘనులు గుంటూరు. కబేళాలో రోజు రోజుకి పెరిగిపోతున్నారు. గత కొంత కాలం నుండి ఈ తంతు జరుగుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇదే కాక నగరంలోని కొన్ని అనధికార ప్రాంతాల్లో కూడా యదేచ్ఛగా జంతు వధ జరుగుతోందని పలువురు చెబుతున్నారు. జంతువుల మాంసాలను ఫ్రిజ్లలో నిలువ చేసి కూడా రిక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నా పట్టించుకున్న వాళ్ళు లేరు. దీంతో నగరంలోని కబేలాలో ఇష్టారాజ్యంగా. మాంస విక్రయాలు జరుగుతున్నాయి.

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- నిబంధనలకు పాతర
- చోద్యం చూస్తున్న కార్పొరేషన్ అధికారులు
- చనిపోయిన జంతువుల మాంసాలు విక్రయం
- ప్రజారోగ్యంతో చెలగాటం చలగాలం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో మాంసం విక్రయదారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. నగరంలో అనుమతి లేని కబేళాలు మిగతా 3వ పేజీలో

## హైస్కూల్, కాలేజీ విద్యార్థులకు అనువైన వేళలలో బస్సు ట్రిప్పులు నడపండి

**ఉప్పరపాలెం, చినలింగాయపాలెం తదితర గ్రామాల విద్యార్థుల విన్నపము**



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** పొన్నూరునకు హైస్కూల్, కాలేజీలకు వెళ్ళే విద్యార్థుల రాకపోకలకు ఉదయం, సాయంత్రం అనువైన వేళలలో బస్సు ట్రిప్స్ నడపాలని ఆర్టిసి అధికారులను సీతారామపురం, ఉప్పరపాలెం, పాంద్రపాడు, చినలింగాయపాలెంవిద్యార్థులు కోరుచున్నారు. హైస్కూల్ ఉదయం 9-00 గం లకు ప్రారంభమై, సాయంత్రం 4-00గం లకు ముగుస్తుందని, అయితే తమ రూట్ నందు పొన్నూరు నకు 7-30గం లకు చేరుతుందని స్కూల్ పిల్లలు 9-00 గం వరకు స్కూల్ వద్ద వేచి ఉండాల్చి వస్తుందని, సాయంత్రం ఇళ్లకు వచ్చేటప్పుడు కూడా పొన్నూరు లో రాత్రి 6-20గం దాకా బస్సు కొరకువేచి ఉండాల్చి వస్తుందని, స్కూల్ మాత్రం 4-00 గం లకు ముగుస్తుందని, కాబట్టి ఉదయం 8-30గం లకు పొన్నూరు చెరే విధంగాను పొన్నూరు నుంచి సాయంత్రం 5-00 గం వచ్చే విధంగా బస్సు ట్రిప్స్ నడపాలని కోరుచున్నారు. చిలకలూరిపేట డిపోనుంచి ఉదయం 6-15గం, మధ్యాహ్నం 2-15గం లకు పాలపర్రు, పెదనండిపాడు, కాకుమాను, బీకే. పాలెం, చినలింగాయపాలెంపవర్ ఆఫీస్, పాంద్రపాడు మీదుగా పొన్నూరునకు ఉదయం 8-30 గం లకు, సాయంత్రం 4-45 గంలకు వచ్చే విధంగా చిలకలూరిపేట-పొన్నూరు బస్సు సర్వీస్ ను చిలకలూరిపేట డిపో నుంచి రెండు ట్రిప్పులు నడపాలని పై గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు. ఇదేవిషయాన్ని ఎం ల్ఏ నరేంద్ర గారి ద్రుష్టికి, ఆర్టిసి నర్సరావుపేట ప్రాంతీయ అధికారి ద్రుష్టికి తీసుకొని వేళ్ళటం జరిగిందని తెలిపినారు.

## నేడు పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సాధారణ సమావేశం.

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కలెక్టర్ , జిల్లా రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సాధారణ సమావేశం సోమవారం సాయంత్రం 4 గంటలకు జరుగుతుంది. ఈ మేరకు కలెక్టరేట్ కార్యాలయం లో పి.జె.ఆర్. ఎస్ మీటింగ్ హాల్లో సాధారణ సమావేశం ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.. ఈ సమావేశానికి రెడ్ క్రాస్ ప్యాట్రన్,వైస్ ప్యాట్రన్, లైఫ్ మెంబర్స్, లైఫ్ అసోసియేట్ మెంబర్స్ హాజరు కావాలని, కోరారు. ఈ సమావేశంలోరెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్య నిర్వహణ కమిటీని ఎన్నుకుంటారు. రెడ్ క్రాస్ సొసైటీ పాట్రన్, వైస్ పాట్రన్, జీవితకాల సభ్యులు, లైఫ్ అసోసియేట్ సభ్యులు ఈ సాధారణ సమావేశంలో పాల్గొనడానికి తమ రెడ్ క్రాస్ గుర్తింపు కార్డును తప్పనిసరిగా తమతో పాటు తీసుకురావాలని, కోరారు.మెంబర్షిప్ కార్డు లేని వారిని అనుమతించబడరని రెడ్ క్రాస్ జిల్లా సెక్రెటరీ తెలిపారు..

## కొండమడుగుల సాంబిరెడ్డి సేవలు ఎనలేనివి



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక కొత్తపేటలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం లో పెదకాకానికి చెందిన ప్రముఖ నటులు, దర్శకులు పెదకాకాని దేవస్థానం పూర్వ బోర్డు సభ్యులు కొండమడుగుల సాంబిరెడ్డి సంస్మరణ సభ ఆదివారం నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంబిరెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం తెనాలికి చెందిన అద్దేపల్లి- ఆరాధ్యుల ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఎవరు సాంఘీక నాటిక ప్రదర్శించారు. ఈ నాటికను ఆరాధ్యుల తేజస్వి ప్రఖ్య రచించగా, అద్దేపల్లి లక్ష్మణ శాస్త్రి దర్శకత్వం వహించారు. తొలుత తెనాలికి చెందిన హరిహంసిక డాన్స్ మరియు తైక్వాండో ఇన్స్టిట్యూట్ మాస్టర్ చిన్నా శిష్య బృందం కరాటే ప్రదర్శన నిర్వహించారు. పట్టణ యువ కూచిపూడి నృత్య గురువు అరిశెట్టి ఐశ్వర్య శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. గుంటూరుకు చెందిన కాజల్, నాగలక్ష్మిలు నృత్య ప్రదర్శన చేశారు. తెనాలికి చెందిన ప్రఖ్య చిల్డ్రన్ ఆర్ట్స్ థియేటర్, తెనాలి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం. ఇర్వహించారు. తొలుత కొండమడుగుల సాంబిరెడ్డి చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రముఖరంగస్థల నటులు కావూరు సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఏపూరి హరిబాబు, గోపాలరెడ్డి, జె.సాంబశివరావు, ప్రముఖులు దిగ్గజ నటవర్గం పాల్గొని నివాళులర్పిచారు.

# దుష్ట శక్తులను తొలగించడమే ధర్మం లక్ష్యం

**▸ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడి ▸ ప్రతివారినీ సమానంగా చూడటం ధర్మం ▸ దుష్టులను శిక్షించడం ధర్మం**







**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఒక పార్టీ నాయకుడు మురుగన్ సభను తమిళనాడులో ఎందుకు చేస్తున్నావు? గుజరాత్ లేదా యూపీలో ఎందుకు చేయట్లేదు అని అడుగుతున్నాడు... వారిది విభజన ఆలోచన. ఇలాంటి వారు శివునిపై, అమ్మవారిపై కూడా రేపు ప్రశ్నలు వేస్తారు. వారిది చాలా ప్రమాదకరమైన ఆలోచన అని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆదివారం తమిళనాడు లోని మధురైలో మురుగ భక్తర్గల్ మానాడులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ తాను పదహారు ఏటే శబరిమల వెళ్లినవాణ్ణి. థైపూసం సందర్భంగా తిరుత్తణికి భక్తుల పోటును చూశానన్నారు. విభూతి పెట్టుకొని స్కూల్కి వెళ్లినవాడిని అని చెప్పారు. ఒక క్రైస్తవుడు తన మతాన్ని గౌరవించవచ్చు. ఒక ముస్లిం కూడా వారి మతాన్ని గౌరవించవచ్చు. కానీ హిందువు తన మతాన్ని గౌరవిస్తే మాత్రం అభ్యంతరం? హిందు ధర్మాన్ని, హిందూ దేవతలను చులకన చేస్తారు. వారిది సెక్యులరిజం కాదు... సూడో సెక్యులరిజం. తాను 2014 లో హైదరాబాద్ లో పార్టీ స్థాపించాను... నేను తమిళనాడు లో పెరిగాను, తమిళనాడు లో సంస్కృతిని అర్థం చేసుకున్నవాడిని, తమిళనాడు సంస్కృతిపై గౌరవాన్ని పెంచుకున్నవాడిని, ఏథెన్స్ కంటే ప్రాచీనమైన మధురై నగరంలో ఇన్ని లక్షల ప్రజల మధ్య, హిందూ సాధువుల మధ్య మాట్లాడుతానని ఎప్పుడూ ఊహించలేదు

**మురుగన్‌ను నమ్మితే విజయం తథ్యం**

మురుగన్‌ను నమ్మితే ఎదుగుదల సుసాధ్యం. మురుగన్‌ను నమ్మితే శక్తి వస్తుంది. స్కంధ షష్టి కవచం మన మనస్సును ఉక్కుగా చేస్తుంది. మన జీవితాన్ని మధురంగా మార్చుతుంది. ఎలుకల సంఖ్య ఎంత ఉన్నా, ఒక నాగుపాము గట్టిగా శబ్దం చేస్తే సరి వాటంతట అవే పరుగు తీస్తాయి. అలాగ మన శత్రువులు ఎంత మంది ఉన్నా, మురుగన్ తండ్రి శివుడి మెడలోని నాగుని చూసే పారిపోతారు. కాబట్టి, మార్పు కచ్చితంగా వస్తుంది అచమిల్లై అచమిల్లై అచమ్ ఎన్బతు ఇల్లయే" అనే మహాకవి భారతీయర్ మాటలు ధైర్యాన్ని ఇస్తాయి. మార్పు కావాలంటే ధైర్యం ఉండాలి. కష్టాన్ని ఆపేస్తే, కాలం నడక ఆపదు. అలానే, కొందరి కుత్సిత ఆలోచనలతో మురుగన్ ధర్మం ఆగదు. ఆ ధర్మం నడుస్తూనే ఉంటుంది. ప్రపంచపు తొలి విప్లవ నాయకుడు మురుగన్ అని చెప్పారు. మురుగన్‌కు బేధభావం లేదు. అందరూ సమానమే. మధురైలో పార్వతి దేవి స్వరూపం మీనాక్షీ అమ్మవారు... శివుడు సుందరేశ్వరిని రూపంలో కొలువయ్యారు. వారి కుమారుడు కార్తికేయుడు ఇక్కడే కొలువై ఉన్నారు. షష్ట షణ్ముఖ క్షేత్రాల్లో తొలిది, ఆరవది ఈ ప్రాంతంలోనే ఉంది. ఈ తరం వారు మధురై గురించి తెలుసుకోవాలి. మధురై అనేది మీనాక్షి అమ్మవారి పట్టణం, మీనాక్షి అమ్మవారు అంటే పార్వతి అమ్మవారి స్వరూపం. మనం మీనాక్షి అమ్మవారి ఆలయానికి వెళ్తున్నాం. అక్కడ ఆశీర్వాదం పొందుతున్నాం. కుంకుమ తీసుకుంటున్నాం. ప్రసాదం తీసుకుంటున్నాం. కానీ ఈ తరం తెలుసుకోలేని నిజం ఒకటి ఉంది. ఒక సమయంలో మధురై ధ్వంసమైంది. ప్రకాశించాల్సిన ఆలయంలో వెలుతురు లేదు. కుంకుమ ఇవ్వాల్సిన ఆలయంలో ఇచ్చేవారూ లేరు. పూజలు జరగలేదు. ఆలయాన్ని మూసివేశారు. ఎందుకు తెలుసా? 14వ శతాబ్ద ప్రారంభంలో మధురైను మాలిక్ కఫూర్ దోచుకున్నాడు. ఆ తర్వాత 60 సంవత్సరాల పాటు మీనాక్షి ఆలయం మూసివేయబడింది. అలాంటి మధురై చీకటి కాలంలో 14వ శతాబ్దం చివరలో మళ్లీ వెలుతురు పుట్టింది. ఆ వెలుతురును వెలిగించినవాడు విజయనగర యువరాజు కుమార కంబణన్. మనం అర్థం చేసుకోవాల్సింది... మన విశ్వాసాన్ని ఎవరూ నిలువరించలేరు. మన సంప్రదాయం బలమైనది. ధర్మం లోతుగా ఉంది. లోతుగా ఉండబోతోందని చెప్పారు..

## గంగినేని కళ్యాణి డిగ్రీ కళాశాల భూములు కాపాడాలని కోరిన మహంకాళి సుబ్బారావు



**వినుకొండ మేజర్ న్యూస్ :** శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిని కాపాడాలని కోరుతూ ఈరోజు కళాశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు, విద్యార్థులు ముఖ్యుల సమావేశం కుందా శివకుమార్ అధ్యక్షతన జరిగింది. కళాశాల భూమి పరిరక్షణ సమితి నాయకులు మహంకాళి సుబ్బారావు, రెడ్డి బోయిన సాగర్, రాజేష్, ఆదిత్య, షేక్ మస్తాన్ వలి, శాలెం రాజు, కళ్యాణ్ ఓకే మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వం21.15 ఎకరాలు భూమిని కేటాయించారు. తర్వాత కాలక్రమేన డిగ్రీ కళాశాలకు విద్యార్థుల భవిష్యత్తు, భావితరాల భవిష్యత్తు కోసం ఆనాడు పాలకులు, ప్రభుత్వం కలిసి 17 ఎకరాల 45 సెంట్లు భూమిని డిగ్రీ కళాశాలకు కేటాయించడం జరిగింది. ఇప్పుడు డిగ్రీ కళాశాల భూములు కోట్ల రూపాయలకు పలకడంతో ఇప్పుడు ఆనాడు భూములు ఇచ్చిన వారసులు ఇప్పుడు మా భూమిని మాకు ఇవ్వండి అని అడుగుతున్నారు. గత 10 సంవత్సరాలుగా డిగ్రీ కళాశాల భూములు కాపాడాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు, పోరాటాలు చేసిన రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తూ కాలయాపన చేస్తున్నారు. హైకోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ రవిని అధికారులు ప్రభుత్వ నిషేధిత జాబితాలో ఉన్న సర్వే నంబర్ 949-1,949-2 లో రెవెన్యూ అధికారులు అడంగల్ వన్ బి లో కొంతమంది పేర్లు మీద కొనుగోలు చేసినట్టు ఆన్ లైన్ చేశారు. ఈ విషయం తెలిసిన విద్యార్థులు, పూర్వ విద్యార్థులు కలిసి కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ని కలిసి విషయం తెలియజేయడం జరిగింది. వారు కూడా స్పందించి అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కొన్ని నిర్ణయాలు చేయడం జరిగింది. అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజాసంఘాలు, పట్టణ ప్రముఖులకు కళాశాల భూమి గురించి వివరించి వినతి పత్రాలు ఇవ్వాలని డిగ్రీ కళాశాల భూమిని కాపాడాలని కోరుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ట్విట్టర్ వేదికగా ఫిర్యాదు చేయాలని నిర్ణయించాం, సిసిఎల్ఏ కమిషనర్ని కలిసి ఫిర్యాదు చేయాలని నిర్ణయించాం. డిగ్రీ కళాశాల భూమి సంబంధించి కొంతమంది వ్యక్తులు ఆర్డిఓ కి ఫిర్యాదు చేయడం వలన మహంకాళి వెంకట సుబ్బారావు అను నాకు ఆర్డిఓ ఆఫీస్ నుండి నోటీస్ ఇవ్వడం జరిగింది. రెవెన్యూ కోర్టులో కచ్చితంగా మా వాదనలు గట్టిగా వినిపిస్తాం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూమిని కాపాడుకునేందుకు కలిసి వచ్చే వారందరినీ కూడా కలుపుకొని భావితరాల వారికి ఉపయోగపడే విధంగా భూమిని కాపాడుకుంటామని ఇప్పటికైనా ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు డిగ్రీ కళాశాల భూమిని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# గుంటూరులో ది టైల్ స్టూడియో నూతన ప్రారంభోత్సవం

**గుంటూరు సిటీ మెజర్ న్యూస్ :** నేటి ఆధునిక జీవనశైలికి అనుగుణంగా నూతన గృహాలు నిర్మించుకునే వారికి, అపార్ట్మెంట్ షోరూం వంటి అన్ని రకాల అవసరాలకు అనుగుణంగా అత్యంత క్వాలిటీతో అన్ని రకాల బ్రాండెడ్ టైల్స్ అందించేందుకు గుంటూరు అరండల్ పేట 13వ లైన్ నందు ది టెయిల్ స్టూడియో షోరూమ్ ను ఆదివారం నూతనంగా ప్రారంభించారు. ఈ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నన్నపనేని అసోసియేట్స్ అధినేత శంకరయ్య నన్నపనేని, సిఆర్డిఏ మాజీ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి, నారేడ్కో ప్రెసిడెంట్ నాగ వంశీ పెరవల్లి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజధాని గా అభివృద్ధి చెందుతున్న గుంటూరు నగరంలో ముఖ్యంగా నూతన గృహ నిర్మాణం, అపార్ట్మెంట్, షోరూమ్ లకు అవసరమైన అన్ని రకాల బ్రాండెడ్ కంపెనీల టైల్స్ అందించేందుకు ప్రత్యేకంగా ది టైల్ స్టూడియో ప్రారంభించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ముఖ్యంగా నేటి ఆధునిక జీవనశైలికి అనుగుణంగా అన్ని రకాల బ్రాండెడ్ టైల్స్, బాత్రూం ఫిట్టింగ్స్, వాష్ బేసిన్ లు, సింక్ లు, మరియు అన్ని రకాల మిక్సర్ వాల్స్, వాటర్ టాప్స్, బాత్రూం ఫిట్టింగ్స్, ప్రత్యేక షవర్ బాత్ సెట్టింగ్స్, టబ్బు బాత్ సెట్టింగ్, వివిధ మోడల్స్



లో అన్ని ఒకేచోట లభించే విధంగా గుంటూరు నగరంలో ప్రత్యేకంగా టైల్స్ స్టూడియో ను ఏర్పాటు చేయటం జరిగిందని గుంటూరు, పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా నూతన గృహాల అపార్ట్మెంట్ నిర్మించుకునే వారికి అవసరమైన అన్ని రకాల బ్రాండెడ్ కంపెనీల టైల్స్ ప్లంబింగ్ మెటీరియల్ అత్యంత క్వాలిటీ తో కస్టమర్ల యొక్క అవసరానికి అనుకూలంగా అందుబాటులో తీసుకురావడం జరిగిందని మేనేజింగ్ పార్ట్నర్ నీరుకొండ శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి బంధుమిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు, వివిధ రకాల కన్స్ట్రక్షన్ కంపెనీ ప్రతినిధులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# అందరి సహకారంతో దర్గా అభివృద్ధికి కృషి - నూతన ఈవో షేక్ ఖాజా మస్తాన్

**పెదకాకాని మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెదకాకానిలో వేంచేసి ఉన్న హజరత్ సయ్యద్ బాజీ షాహీద్ ఔలియా దర్గా నూతన కార్యనిర్వహణ అధికారిగా షేక్ ఖాజా మస్తాన్ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వక్ఫ్బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ సీఈవో షేక్ మహమ్మద్ అలీ స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ల సహకారంతో హజరత్ బాజీ షాహీద్ ఔలియా దర్గాను అభివృద్ధి పథంలో నడిపిస్తానని దర్గా సాంప్రదాయాలను తూచా తప్పకుండా పాటిస్తానని పేర్కొన్నారు ముఖ్యంగా దర్గాలో మరో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కు కృషి చేస్తానని దర్గాకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని అన్నారు దర్గా ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి దర్గా ఆదాయ పెంపునకు కృషి చేస్తానని పేర్కొన్నారు దుర్గా ప్రాంగణంలో అదనపు వసతి గృహాల నిర్మాణానికి కృషి చేస్తానని దర్గా ప్రాంగణంలోని పుణ్యస్నానాలు ఆచరించే బావి వద్ద మహిళా భక్తులకు కావలసిన అవసరాలను పూర్తి చేస్తానని పేర్కొన్నారు ఒకసారి దర్గాకు వచ్చిన భక్తులు మళ్లీమళ్లీ దర్గాకు వచ్చే విధంగా దర్గా ప్రాంగణాన్ని టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు గతంలో నెల్లూరులోని బారాషహీద్



దర్గా కసుమూరులోని కరిముల్లా షా దర్గా లలో పనిచేసిన అనుభవంతో దర్గా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు బాపట్ల జిల్లా గుంటూరు జిల్లా వక్స్ బోర్డ్ బోర్డు ఇన్స్పెక్టర్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు త్వరలో స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి దర్గాలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి ఆయన సహకారంతో ముందుకు వెళ్తానని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఎమ్మెల్యే సూచించిన అభివృద్ధి ప్రతిపాదనలు వక్ఫ్బోర్డు ఉన్నత ఉన్నతాధికారులకు పంపించి అనుమతులు తీసుకోవడం జరుగుతుందని నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు భక్తులు దర్గా ప్రాంగణంలో తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తనను సంప్రదించవచ్చని వారి ఇబ్బందులు తీర్చడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటానని సుదూర ప్రాంతాల నుంచి దర్గాకు వచ్చే భక్తుల పట్ల దర్గాలో పనిచేసే సిబ్బంది మర్యాదగా నడుచుకునే విధంగా చర్యలు తీసుకుంటానని భక్తుల అవసరాలని ప్రధాన ఎజెండాగా తీసుకొని వాటి ఏర్పాటుకు కృషి చేస్తానని నూతన ఈవో షేక్ ఖాజా మస్తాన్ పేర్కొన్నారు

# పర్యావరణ సైక్లిస్ట్‌కు చీఫ్ విప్ జీవీ రూ.10వేల సాయం

**వినుకొండ మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా సైకిల్‌పై ప్రపంచ పర్యటన చేస్తున్న తమిళనాడుకు చెందిన సైక్లిస్ట్ ముత్తు సెల్వన్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు ప్రభుత్వ ఛీఫ్ విప్, వినుకొండ ఎమ్మె ల్యే జీవీ ఆంజనేయులు. పర్యావరణం కోసం కృషి చేస్తున్న ఇలాంటి వ్యక్తులు సమాజానికి, మరీ ముఖ్యంగా యువతకు ఎంతో ఆదర్శమన్నారు. కొయంబత్తూరు నుంచి మొదలు పెట్టిన తన యాత్రలో భాగంగా ఆదివారం వినుకొండకు చేరుకున్నాడు ముత్తు సెల్వన్. ఈ సందర్భంగా అతడికి స్వాగతం పలికి, సాయం అందించారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. అనంతరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ముత్తుసెల్వన్ చేస్తున్న కృషి మరెంతో మందికి మార్గదర్శనం కూడా అన్నారు. పర్యావరణం కోసం ప్రతి చిన్న ప్రయత్నం కూడా గొప్ప మార్పుని తీసుకు ని వస్తుందని అభిప్రాయ పడ్డారు. అలానే ముత్తుసెల్వన్ సైకిల్ యాత్ర ప్రజల్లో చైతన్యం తెస్తూ, భూమిని కాపాడేందుకు స్ఫూర్తినిస్తుందన్నారు. సైకిల్ యాత్ర ద్వారా కార్బన్



ఉద్గారాలు తగ్గించి, పర్యావరణ సమతుల్యతను ప్రోత్సహిస్తున్నందుకు అతడి ప్రత్యేకంగా అభినందిస్తు న్నా అన్నారు. మన భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు గుర్తించాలని పిలుపునిచ్చారు. ముత్తుసెల్వన్ మాట్లాడుతూ గిన్నీస్ రికార్డు సాధన కోసం 1,111 రోజుల పాటు 5 దేశాల్లో 34,300 కి.మీ యాత్ర సాగిస్తున్నట్లు చెప్పారు. 2021 డిసెంబరు 21న ప్రారంభించి నేపాల్, బంగ్లాదేశ్, వియత్నాం, థాయ్ లాండ్, బ్యాంకాక్, మయన్మార్ లో పర్యటించానని, వచ్చే ఏడాది డిసెంబర్ 21న ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద ముగించనున్నట్లు సెల్వన్ తెలిపారు. పర్యటనలో భాగంగా పది లక్షల మొక్కలు నాటిస్తున్నట్లు చెప్పారు. సైకిల్ చుట్టూ పర్యటన వివరాలు తెలిపే బోర్డులు, జాతీయ జెండా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ముత్తు సెల్వన్ నరసరావుపేట వైపు యాత్ర సాగించారు.

## అమ్మ చేయూత సేవా సంస్థ బోజన ప్యాకెట్లు పంపిణీ



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని రైల్వే స్టేషన్, తాలూకా సెంటర్ లోని అన్నార్తులకు అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చింకా వీరయ్య 13 వ వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్ని శివమ్మ సహకారంతో ఆదివారం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ ఏ.ఎస్.ఐ పిల్లుట్ల ఆంజనేయులు మాట్లాడుతూ అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ద్వారా చేసే సేవా కార్యక్రమాలు ఎంతో మంది పేద ప్రజల ఆకలిని తీరుస్తున్నాయన్నారు. ఇప్పటికే ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారా పేద మహిళలకి నిత్యావసర సరుకులు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, రక్తదానం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి సభ్యులు చింకా అంకమ్మ రావు,పిక్కిలి రత్తయ్య, దోభిఘాట్ చిన్న, నిమ్మలపల్లి నాగ మల్లేశ్వర రావు,చింకా నారాయణ పి.శివ,పిల్లుట్ల పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## వధే'చ్ఛగా..!

(మొదటి పేజీ తరువాయి)

వీధికొకటి అన్నట్టు.. విచ్చలవిడిగా ఏర్పాటవుతున్నాయి. అడ్డుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఆరోగ్యంగా ఉన్న జంతువులనే వధించి విక్రయించాల్సి ఉండగా.. పలురకాల వ్యాధులు సోకిన వాటిని సైతం వధించి రిటెయిల్ మాంసం దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. కబేళాల నిర్వాహకులు నిబంధనలు పాటించకపోవడంతో ఆ ప్రాంతంలో నీ వీధుల్లో అస్తవ్యస్త, అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోంది. గత కొన్నాళ్ల నుంచి గుంటూరు తో పాటు జిల్లాలోని తెనాలి, పొన్నూరు, మంగళగిరి, పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, సత్తెనపల్లి, మాచర్ల, వినుకొండ, గురజాల ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నా ఎవరు పట్టించుకోవటం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఫిర్యాదులు వస్తే చూడటం తప్ప ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా అంతటా గత కొంతకాలంతో పోల్చుకుంటే ఇప్పుడు మాంస విక్రయాలు, అమ్మకాలు,

వినియోగం. భారీగా జరుగుతోంది.

గుంటూరు నగరంలో మాంసం వినియోగం భారీగా ఉంది. కోళ్లతో పాటు ఇతర జంతువుల మాంసం నిత్యం వందల టన్నుల్లో వినియోగమవుతుంది. జిల్లాలోని పలు ప్రాంతాల కబేళా ల నుంచి ఇతర ప్రాంతాలకు కూడా మాంసపదార్థాలు ఎక్కువగా సరఫరా అవుతున్నట్టు తెలుస్తోంది. పండగల సమయాల్లో విక్రయం మరింత ఎక్కువగా ఉంటుంది. నిబంధనల ప్రకారం పశువైద్యులు పరీక్షలు నిర్వహించిన తర్వాతే ఆరోగ్యంగా ఉన్న వాటిని ధ్రువీకరించి వధించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఇందుకు భిన్నంగా జరుగుతోంది. నగరంలో అనేక చోట్ల, ఖాళీగా ఉన్న ప్లాట్లు లో అనధికారిక కబేళాలను ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్నారు. అక్కడ వధించిన జంతువులను రిటెయిల్ మాంసం దుకాణదారులు కొని తీసుకెళ్తున్నారు. నగరపాలక సంస్థ ధ్రువీకరణ లేకుండానే విక్రయాలు జరుగుతున్నాయి. ఈ అక్రమ కబేళాలను అడ్డుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఈ వ్యవహారంపై అధికారులకు కొంతమంది ఫిర్యాదులు కూడా చేశారు.

## ఇదీ పరిస్థితి..

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరులో పలుచోట్ల అనధికారికంగా కబేళాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇక్కడ రోజూ దాదాపు వందల జీవాలను వధిస్తుంటారు. ఆదివారం ఆ సంఖ్య వేయికి పైగా. దాటుతుంది. . ఈ కబేళా ల. పరిసరాల్లో పారిశుద్ధ్యం దారుణంగా ఉంది. పాతనగరంలోని పలు ప్రాంతాల్లో అనధికారిక కబేళాలు నిర్వహిస్తున్నట్లు అధికారులే చెబుతున్నా.. అటువైపు కన్నెత్తి చూడడంలేదు. ఒక వయసు దాటిన జీవాలనే వధించాలనే నిబంధన ఉన్నా పాటించడంలేదు. వ్యవసాయానికి, పాల ఉత్పత్తికి ఉపయోగపడే పశు వులను కూడా ఎక్కువగా విక్రయిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.కొన్నిచోట్ల. దూడలను కూడా వధిస్తున్నారు. ఇలాంటి వాటిని వధించకూడదు అనే నిబంధన ఉన్నా ఖాతరు చేయడం లేదు. జీవాల రవాణాకు అనుమతి తప్పనిసరి. ఆయా మండల, పురపాలక సంస్థల్లో అధికారులు ధ్రువీకరించి రవాణా అనుమతి పత్రం జారీ చేయాలి. ఆదివారాన్ని దృష్టిలో ఉంచుకొని శుక్ర, శనివారాల్లో జిల్లా నుంచి పెద్దఎత్తున జీవాలను అధికారుల కళ్లుగప్పి అక్రమంగా రవాణా చేస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని యదేచ్ఛగా జరుగుతున్న జంతువుల వధ, మాంస విక్రయాలను అడ్డుకట్ట వేయాల్సిన అవసరం అధికారులపై ఉంది.


**CHANGE OF NAME, FATHER AND DATE OF BIRTH**

I, CHITIPROLU KISHOREKUMER S/o. Ch. Rama Rao, Date of Birth 20-04-1975, R/o. , Krishna Nagar, Guntur,A.P. Changed My Name & Father Name & Date of birth as CHITIPROLU KISHOR KUMAR S/o. CHITIPROLU RAMA KRISHNA RAO and Date of Birth is 13-04-1975 for the Purpose of All Records.

## మాజీ సీఎం జగన్ సహా పలువురిపై కేసు నమోదు

**సింగయ్య మృతి కేసు వివరాలు తెలిపిన ఎస్పీ**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్ ను నిందితుడిగా చేర్చినట్టు గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఆదివారం రాత్రి ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. 'ఈనెల 18న జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా గుంటూరులోని ఏటుకూరు రోడ్డులో ప్రమాదం జరిగింది. రోడ్డు పక్కన తీవ్ర గాయాలతో పడి ఉన్న వృద్ధుడిని ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. సీసీ టీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, ఘటనా స్థలంలో ఉన్నవారు తీసిన వీడియోలు పరిశీలించాం. మాజీ సీఎం జగన్ కారు కింద సింగయ్య పడినట్టు వీడియోలో ఉంది. ఆ దృశ్యాలు చూశాక.. మళ్లీ సెక్షన్లు మార్చి కేసు నమోదు చేశాం. డ్రైవర్ రమణారెడ్డి, మాజీ సీఎం జగన్, నాగేశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిపై కేసు నమోదు చేశాం. దొరికిన ఆధారాల మేరకు దర్యాప్తు చేస్తున్నాం. జగన్‌కు 14 వాహనాలకు అనుమతి ఇచ్చాం. తాడేపల్లి నుంచి కాన్వాయ్ మొదలైనప్పుడు 50 వాహనాల్లో వచ్చారు. చట్టపరంగా చర్యలు తీసుకుంటాం" అని ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు.

## జనసేన సభ్యత్వం గర్వకారణం

**జనసేన రాష్ట్ర నాయకులు నాయబ్ కమాల్, కిలారి రోశయ్య**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** పార్టీ సిద్ధాంతాలూ, తన భావజాలం నచ్చి సమాజహితం కోసం నిస్వార్ధంగా తనతో ప్రయాణం చేస్తున్న కార్యకర్తలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కన్నబిడ్డల్లా చూసుకుంటారని పార్టీ రాష్ట్ర నాయకులు నాయబ్ కమాల్ , మాజీ శాసనసభ్యులు కిలారి రోశయ్య అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆధ్వర్యంలో పార్టీ క్రియాశీలక సభ్యత్వం కట్టిన వారికీ ఆదివారం శ్రీనివాసరావుతోటలో కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీకి లేని విధంగా పార్టీ సభ్యత్వంతో పాటూ భీమా సౌకర్యం కూడా కల్పించిన ఏకైక పార్టీ జనసేన అని అన్నారు. దేశం పట్ల భక్తి , సమాజం పట్ల బాధ్యత, ప్రజలపై ప్రేమ కలిగి భవిష్యత్ తరాల బంగారు భవిత కోసం తనను తాను అంకితం చేసుకున్న పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పురుడుపోసుకున్న జనసేన పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం ప్రతీ ఒక్కరికీ గర్వకారణమని వారు పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ మేధోమధనం నుంచి ఏర్పడ్డ జనసేన సిద్ధాంతాలు ప్రజల్ని ఎంతగానో ఆలోచింప చేస్తున్నాయన్నారు. ఒక మూసలో కొట్టుకుపోతున్న రాజకీయాల్లో సమూల మార్పు తీసుకురావాలని మొదలైన జనసేన ప్రస్థానం నేడు దేశ రాజకీయాల్లోనూ తన ప్రభావాన్ని చూపించటం తెలుగుజాతికి గర్వకారణమని నాయబ్ కమాల్ , రోశయ్య వ్యాఖ్యానించారు. నీతి , నిజాయితీ, నిబద్ధతలకు నిలువెత్తు రూపమైన పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు అరుదుగా ఉంటారని పత్తిపాడు సమన్వయ కర్త కొర్రపాటి నాగేశ్వరావు కొనియాడారు. దేశంలో ఏ పార్టీలో లేని విధంగా పార్టీ సభ్యత్వ నమోదుతో ఐదు లక్షల ప్రమాద భీమా పాలసీని తెచ్చిన పార్టీ ఒక్క జనసేనదే నంటూ కొర్రపాటి నాగేశ్వరావు అన్నారు. కార్యక్రమంలో మెహబూబ్ బాషా, నాజర్ వలి, మిరియాల వెంకట్, దళ వాయి భార్గవ్, నందూరి స్వామి, స్టూడియో బాలాజీ, తాడివాక రమణ, వడ్డే సుబ్బారావు, శెట్టి శ్రీను, హఫీజ్, సవరం రాజ్యలక్ష్మి, షంషేర్, బద్రిశెట్టి రాంబాబు, జక్కా రాఘవులు, అడపా రామకృష్ణ, నీలకంఠం, గార్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లి..లొల్లి!


- 10 రోజుల్లో కిలోకి రూ.5 పెంపు
- ప్రస్తుతం కిలో రూ.29
- మరింత పెరిగే అవకాశం
- నిలకడగా కూరగాయల ధరలు

గుంటూరు, మేజర్ న్యూస్

ఉల్లి ధరలు మళ్లీ పరుగుపెడుతున్నాయి. మిగిలిన కూరగాయల ధరలు నిలకడగా ఉన్నప్పటికీ ఉల్లిపాయల ధర మాత్రం పెరుగుతోంది. ఈనెల 9వ తేదీకి కిలో ధర రూ.24 ఉండేది. తర్వాత హోల్‌సేల్ మార్కెట్‌లో ఉల్లి ధర పెరిగింది. దీంతో క్రమంగా రైతు బజారులో కూడా ఉల్లి ధర రూ.24 నుంచి రూ.29 చేరింది. రాబోయే రోజుల్లో ఉల్లి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఇటీవల మహారాష్ట్రలో కురిసిన వర్షాల వల్ల ఉల్లి తడిసి గుంటూరు మార్కెట్‌కు తక్కువగా దిగుమతి అవుతోంది. దీంతో ఉల్లి ధర పెర గడం ప్రారంభించింది. బస్తా (50 కిలోలు) నాణ్యమైనవి రూ.1200కు విక్రయిస్తున్నారు. గత నెల వరకు ఈ రకం రూ.1000కే విక్రయించేవారు. ఇప్పుడు నాణ్యమని చెప్పే ఉల్లి కూడా నిల్వకు ఆగదని వ్యాపారులే చెబుతున్నారు. గతంలో గుంటూరు మార్కెట్ నుంచి పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌కు కూడా ఎగుమతి అయ్యేవి. కానీ ఇప్పుడు వ్యాపారులే నేరుగా గుంటూరు తో సంబంధం లేకుండా పశ్చిమ బెంగాల్‌కు ఎగుమతి చేసేస్తున్నారు. ధర పెరగడానికి ఇది కూడా కారణంగా వ్యాపారులు చెబుతున్నారు. ఇక అల్లం ధర దిగొచ్చింది. గత సంవత్సరం ఇదే సమయానికి కిలో రూ.140 నుంచి 200 పలికింది. ప్రస్తు తం కిలో రూ.50కే లభిస్తుంది. కొత్త ప్రాంతాల్లో అల్లం సాగుచేయడం వల్లే ధర తగ్గినట్టు వ్యాపారులు చెబుతున్నారు. పచ్చిమిర్చి ధర భారీగా పడిపోయింది. పది కిలోల మిర్చి హోల్‌సేల్ రూ.200కే విక్రయిస్తున్నారు. కూరగాయల ధరలు గత వారంతో పోలిస్తే నిలకడగానే ఉన్నాయి. టమోటా ధర గత నెల కిలో రూ.13 విక్రయించగా ప్రస్తు తం కిలో రూ.5 అదనంగా పెరిగి రూ.18కి విక్రయిస్తున్నా రు. మిగిలిన కూరగాయల ధరలు నిలకడగానే ఉన్నాయి.

# విద్యాభివృద్ధికి పెద్ద పీట వేసిన కూటమి సర్కార్

- కేసానుపల్లిలో రూ.2 కోట్లతో నిర్మించిన పనులకు యరపతినేని ప్రారంభోత్సవం
- గ్రామ అభివృద్ధికి ఎంతైనా ఖర్చు చేస్తాం
- గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం విద్యా వైద్యం అభివృద్ధికి పెద్దపీటం వేసిందని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం సాయంత్రం మండలంలోని కేసానుపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ముందుగా ఆర్ అండ్ బి రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు సుమారు 45 లక్షల రూపాయలతో సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సమగ్ర శిక్ష – పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కోటి 53 లక్షల రూపాయలతో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ అప్ జూనియర్ కళాశాల నందు అదనపు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ , గత వైసిపి అరాచక పాలనలో కేసునుపల్లి గ్రామంలో ఎలాంటి అభివృద్ధి లేదు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుమారు కోట్ల రూపాయలతో గ్రామానికి అభివృద్ధి చేశామని, ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి , దేశానికి వెన్నుముకగా నిలవాలని, చదువుతోనే కుటుంబస్థితి గతులు మారుతాయని , ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి పేద విద్యార్థి చదవాలనే ఉద్దేశంతో తల్లికి వందనం పథకం ప్రతి పిల్లవాడికి 15,000 రూపాయలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని తెలిపారు. విద్యారంగంలో అనేక కొత్త మలుపులు తీసుకొస్తామని, మనుషులను చంపే హక్కు ఎవరికీ లేదని సైకో జగన్ తన సొంత రాజ్యాంగం నిర్మించుకొని కక్షపూరితమైనటువంటి రాజకీయం చేయటం సరైన పద్ధతి కాదని తొందరలోనే ప్రజలు ఒక్క సీటుకు అంకితం చేస్తారని హెచ్చరించారు. కాష్ మహేష్ రెడ్డి గురజాల నియోజకవర్గం దోచుకొని దాచుకోవడం తప్ప అభివృద్ధి పథంలో నడిపించడం తెలియదని 30% మెడికల్ కాలేజ్ ని పూర్తి చేసి నిధులు మొత్తం పక్కదారి మళ్లించిన ఘనతకు క్యాష్ మహేష్ రెడ్డి అని దోషమెత్తారు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పల్నాడు మెడికల్ కాలేజీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఈ గురజాల నియోజకవర్గ ప్రజలకు త్వరలో ఆ మెడికల్ కాలేజీని అంకితం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి రామకోటయ్య , బెల్లంకొండ బద్రి, గ్రామ ఇన్చార్జి సర్పంచ్ చెట్టి పోగు ఏసుదానం, తంగెళ్ల శ్రీనివాసరావు , బొల్లా కిట్టారావ్ , నెల్లూరి కోటయ్య , నెల్లూరి హనుమంతరావు , షేక్ జానయ్య , కోట సాయి, తోట నాగేశ్వరావు, కోట మధు, ఎంఈఓ పినాకపాణి , కేజీబీ ప్రిన్సిపాల్ అరుణ, చెట్టిపోగు శ్యామ్, వినుకొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ లబ్ది రాష్ట్రంలో టాప్-3లో వినుకొండ నియోజకవర్గం: చీఫ్ విప్ జీవీ

## 43 మంది లబ్దిదారులకు రూ.55.62 లక్షల విలువైన చెక్కులు అందజేత





**వినుకొండ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితుల్ని ఆదుకుంటున్న జాబితాలో వినుకొండ నియోజకవర్గం రాష్ట్రంలోనే టాప్-3లో నిలుస్తోందన్నారు చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. గడిచిన ఏడాదిలోనే వినుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా 556 మంది బాధితులకు 3 కోట్ల 86 లక్షలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందించడం ఒక రికార్డు అన్న ఆయన అందుకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిజేస్తున్నామన్నారు. ఇలా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందుకున్న ప్రతిఒక్కరు ఆరోగ్యం బాగుపడాలని, ఆ కుటుంబాలు ఆనందంగా ఉండాలన్నదే తమ ఆకాంక్షగా పేర్కొన్నారు. వినుకొండలోని తన కార్యాలయంలో ఆదివారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మరికొంతమందికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు రూ.55.62 లక్షల విలువైన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు జీవీ ఆంజనేయులు, సీఎం నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ గతంలో ఎప్పుడూ ఈ విధంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇచ్చింది లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, సీఎంఆర్ఎఫ్‌ను మరింత బలోపేతం చేసి పారదర్శకంగా, సమర్థంగా అర్హులైన వారికే చెక్కులు అందిస్తున్నామని, ప్రతి రూపాయి సరైన వ్యక్తికి చేరేలా మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత ఆపరేషన్లు చేయించడంతో పాటు ఆరోగ్య శ్రీ పరిధిలోకి రానివి, అదనంగా అయ్యే ఖర్చుల కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల కూడా వేలాదిమందికి సీఎంఆర్ఎఫ్ సాయం అందిస్తున్నామన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రధానమంత్రి మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని సర్వశక్తులు ఒడ్డి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు సహా పలువురు స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు.

# యంగ్ స్టార్స్ హెల్పింగ్ ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం లోని బొల్లాపల్లి మండలం పలుకూరి రామాపురం గ్రామంలో యంగ్ స్టార్స్ హెల్పింగ్ హాట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద మైనారిటీ కుటుంబాలకు నెలకు సరిపడా రైస్ బ్యాగ్ తో కూడిన నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది. వారు కూలీ నాలి చేసుకునే నిరుపేదలు అలాంటి కుటుంబానికి సహాయం చేసినందుకు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పమిడిపల్లి అనిల్ మాట్లాడుతూ పేద మైనార్టీ కుటుంబాలకు సేవాలాందించటం చాలా ఆనందాని ఇచ్చిందని, ఇలాంటి మరెన్నో మంచి కార్యక్రమాలు చేయుటకు మా ఫౌండేషన్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ పెనుమాల వెంకటేశ్వర్లు, సెక్రటరీ రాహుల్ నాయక్, జాయింట్ సెక్రటరీ మనోహర్ బాబు,ట్రెజరర్ విజయబాబు సభ్యులు పెనుమాల వెంకటరావు, అంబటి అంకారావు, పెండెం రత్నరాజు, ధూళిపాళ్ల శ్రీను పాల్గొన్నారు.

# క్రీడాకారులకు బహుమతులు అందజేత



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని దుగ్గిరాల డిగ్రీ కళాశాల నందు గ్రామానికి చెందిన తారకరామా అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెల 10న జిల్లాస్థాయి క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించగా. గెలుపొందిన క్రీడాకారులకు ఆదివారం బహుమతులను అందజేశారు .రాష్ట్ర మంత్రివర్యులు మంగళగిరి ,శాసనసభ్యులు నారా లోకేష్ సహకారంతో క్రీడలను నిర్వహించగా గెలిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు క్రీడా పోటీలకు. మొత్తం 64 టీంలు వివిధ జిల్లాల నుంచి క్రీడలకు హాజరుకాక మొదటి బహుమతిగా రాష్ట్ర మంత్రివర్యులు మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు నారా లోకేష్ 50వేల రూపాయలు నగదు అందజేయగా, రెండవ బహుమతిగా గ్రామానికి చెందిన పఠాన్ జున్ను ఖాన్ 30,000 రూపాయలు, మూడో బహుమతి గాసూర్యా సోలార్ సిస్టం అధినేత రాజు 20వేల రూపాయలను అందించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కు . 10000, బెస్ట్ బ్యాట్స్మెన్ కు 5000 బౌలర్కు 3000 బెస్ట్ సిరీస్ కు 10000 రూపాయలను బహుకరించారు . విజేతలకు నగదుతోపాటుగా షీల్డ్ ను అందజేశారు .ఈ కార్యక్రమంలో కే. సంనేని శ్రీ అనిత, గూడూరు వెంకటరావు, వల్లూరు నరసింహారావు ,జంపాల సుబ్బారావు,, గద్దే వాసు ,వాసిరెడ్డి శ్రీనివాసరావు మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, పి .గణేష్ , అంచే మారుతి వరప్రసాద్ ,నాయుడు బాబురావు, టి .రామకృష్ణ, పి. రవి, వై, కోటేశ్వరరావు, ఎల్. రవీంద్ర ,వై. ప్రసాద్ ,పి. శివశంకర్, గ్రామస్తులు ,పార్టీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు నగదు సర్టిఫికెట్స్ అందజేత



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** శ్రీ వీరబ్రహ్మేంద్ర చారిటబుల్ ట్రస్ట్ తెనాలి ఆధ్వర్యంలో దుగ్గిరాల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో 20 24 ,20 25 సంవత్సరములో పదవ తరగతి లో ప్రథమ స్థానం సాధించిన చలవాది ప్రగతికి 3000 రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన కోడూరు మనీ కీర్తనకు. 2000 ,తృతీయ స్థానం సాధించిన మేడేటి అమూల్యకు వెయ్యి రూపాయలు నగదు తో పాటు సర్టిఫికెట్స్ ను ఆదివారం బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన బాలిక ఉన్నత పాఠశాల కూడా ప్రధానోపాధ్యాయులు. ఎస్ శోభా దేవిని ట్రస్ట్ ఘనంగా. . సన్మానించారు .పాఠశాల తరఫున ట్రస్ట్ సభ్యులను , పాఠశాల బాలి.కోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోబాదేవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు .దుగ్గిరాల బాలికల పాఠశాల విద్యార్థు నులను ప్రోత్సహిస్తూ ప్రోత్సాహక బహుమతులను అందజేసినందుకు ప్రధానోపాధ్యాయురాలు, తల్లిదండ్రులు. శ్రీ వీరబ్రహ్మేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## సాయికృష్ణ మల్టీ స్పెషాలిటీ లో గుండె సంబంధిత వైద్య సేవలు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని నరసరావుపేట రోడ్ లో సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల శివప్రసాద్ ఎండి, డిఎం ఆధ్వర్యంలో గుండె సంబంధిత వ్యాధులకు ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఓపి అందుబాటులో ఉంటారని సాయి కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ తెలిపారు. ఈ అవకాశాన్ని సత్తెనపల్లి పట్టణ, చుట్టుపక్కల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆకుల శివప్రసాద్ ని హాస్పిటల్ యాజమాన్యం పుష్పగుచ్చంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

# హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం



**తెనాలి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన గాని హామీలను అమలు చేయకపోవడం సిగ్గుచేటని అని సిపిఎం తెనాలి మండలం రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి తెలియజేశారు. ఆదివారం కంచర్లపాలెం గుడివాడ కఠెవరం గ్రామాల్లో ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గలేదని తెలిపారు. రైతులు పండిస్తున్న ధాన్యం జొన్నలు మొక్కజొన్నలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని తెలిపారు. పంట కాలువలు మరమ్మత్తులు కొంతమేర చేసిన కానీ మురుగు కాలువ మరమ్మత్తులు పూర్తిస్థాయిలో చేయకలేదని వారు పేర్కొన్నారు. గుడివాడ అంగలకుదురు మధ్యలో గల కోపంలో మైనర్ డ్రైన్ మరమ్మత్తులు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. శివసాంబిరెడి మాట్లాడుతూ కౌలు రైతులకు 2019 చట్టం వలన నష్టం జరుగుతుందని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని రద్దుచేసి పూరు రైతులకు మేలు చేసే విధంగా చట్టం చేసి కౌలు రైతులకు 20 వేల పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పిన వాగ్దానాన్ని ఆచరణలో అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆయన కోరారు. తల్లికి వందనం లబ్ధిదారులు అందరికీ పడటం లేదని ప్రభుత్వం అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సాంబిరెడ్డి డిమాండ్ చేశారు.

## మెడికేర్ ల్యాబ్‌ను సందర్శించిన ఎంపీ లావు..



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని యన్,టి,ఆర్ భవన్ పక్కన ఇటీవల నూతనంగా ప్రారంభించిన మెడికేర్ ల్యాబ్ ను ఆదివారం ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ల్యాబ్ నిర్వాహకులు సయ్యద్ పెద కరిముల్లా, మొహమ్మద్ అభిద్ రోషన్ లు ఎంపీ లావు ని ఘనంగా సత్కరించి మెమోంట్ ను అందచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలలో వున్నా పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** స్థానిక పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణ కేంద్రంలోని మాల మహానాడు నియోజకవర్గ కార్యాలయంలో ఉస్తేల జయరావు అధ్యక్షతన జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో రాష్ట్ర అధ్యక్షులు డాఎంగోదా జాన్ పాల్ పాల్గొని కేకు కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, అతి చిన్న వయసులోనే రెండు తెలుగు రాష్ట్రాలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న ఏకైక నాయకుడు అరుణ్ కుమార్ అని తెలియజేసి.,, తన జాతి పక్షాన నిరంతరం కృషి చేస్తూ, ఎన్నో ఉద్యమ కార్యాచరణలో జాతీయ స్థాయి వరకు పోరాడగలిగే నాయకుడని కొనియాడుతూ, ఎక్కడ సమస్య ఉంటే అక్కడ నేను ఉంటానని గర్వంగా చెప్పగలుగుతున్నామంటే ఉద్యమాలే ఊపిరిగా చేసుకొని రేపటి యువతరం భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని అరుణ్ కుమార్ గారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని దళిత రత్న తోపాటు అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డులు అందుకని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా గ్రామస్థాయి నుండి ఢిల్లీ స్థాయిలో పోరాటం చేసిన గోళ్ళ అరుణ్ కుమార్ వెంట సైన్యంలా పని చేస్తామని తెలియజేశారు. రానున్న రోజుల్లో యువతను మేల్కొల్పి, జాతి పక్షాన పని చేసే దిశగా తయారు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సేవా సామేలు,అంబటి రామయ్య,అంకం కరుణాకర్,నన్నం రాము, జి కిరణ్,రాష్ట్ర కార్యదర్శి రాయపూడి కోటీస్వామి,గోదా నీలాంబరం తదితరులు పాల్గొన్నారు.

## వై.తారక్ నాథ్‌కు ఘన నివాళి



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** పట్టణంలో వై. తారకనాథ్ 21వ వర్ధంతి సందర్భంగా, ఆయనకు ఘనమైన నివాళి అర్పిస్తూ వారి సేవ పరంపర కొనసాగింపులో భాగంగా ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ వారు మాచర్ల నందు శ్రీ వివేకానంద అనాధ పిల్లలు, మరియు వృద్ధుల ఆశ్రమంలో వారికి నిత్యవసర వస్తువుతో పాటు, రెండు ఫ్యాన్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల మెయిన్ బ్రాంచ్ , మాచర్ల సిఏసి బ్రాంచ్, మాచర్ల సాగర్ రోడ్డు బ్రాంచ్, మాచర్ల బజార్ బ్రాంచ్ కామ్రేడ్లు పాల్గొని కామ్రేడ్ వై.తారకనాథ్ కి ఘనమైన నివాళి అర్పించారు.

## ది వరల్డ్ స్కాలర్షిప్ క్యాంపస్ నందు అత్యున్నత పురస్కారం అందుకున్న పల్నాటి ఆణిముత్యం

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:** పల్నాడు ప్రాంతానికి చెందిన ప్రముఖ దంత వైద్యులు ఎస్.మురహరిరావు, కల్పనా దేవి మనవడు వెంకట ఆదిత్య అంతర్జాతీయ స్థాయిలో ది వరల్డ్ స్కాలర్షిప్ క్యాంపస్ నందు అత్యున్నత పురస్కారం పొంది, పల్నాటి ఖ్యాతి నుండి అంతర్జాతీయ స్థాయిలో విస్తరింప చేశాడు. ఖతార్ దేశపు రాజధాని అయిన దోహా ముఖ్య పట్టణంలో 163 దేశాలు, 6,000 ఉన్నత పాఠశాలలు, 13,000 నంది విద్యార్థులు పాల్గొన్నటువంటి ది వరల్డ్ స్కాలర్షిప్ క్యాంపస్ నందు కాలీఫోర్నియా సిలికాన్ సిటీ ఆఫ్ ద వరల్డ్ శాన్జోష్ పట్టణంలో నివాసం ఉంటున్న మురహరిరావు కుమారుడు వెంకట దినేష్,మాధవిల కుమారుడు వెంకట ఆదిత్య పాల్గొనడమే కాకుండా రెండవ అత్యున్నత పురస్కారం పొందటంతో పాటు పెయింటింగ్, మ్యూజిక్,జనరల్ నాలెడ్జ్, సైన్స్, లిటరేచర్ వంటి వివిధ రంగాలలో వ్యక్తిగత ట్రోఫీ లను సాధించి కీర్తి ప్రతిష్టలు పొందారు. విద్యార్థి వెంకట దినేష్ రోబోటిక్స్ మరియు మెడిసిన్ రంగాలలో కూడా అద్భుతమైన ప్రయోగాలు చేసి అందరి మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఎస్.మురహరిరావు మాట్లాడుతూ నేటి విద్యార్థులు విద్య తో పాటుగా వివిధ రంగాల్లో నిష్ణాతులై ఉండాలని, సాంకేతిక అంశాల పై పట్టు సాధించటం ద్వారా అత్యున్నత స్థానాన్ని పొందవచ్చని అభిలాషించారు. అనంతరం రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ పల్నాటి ప్రాంతం యొక్క కీర్తి ప్రతిష్టలను పెంచుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన చిన్నారి వెంకట ఆదిత్య ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామ కోటయ్య , సీనియర్ రొటీరియన్ సిద్దం రాజు, చెరుకూరి నరసింహారావు, నాగూర్ వలి పాల్గొన్నారు.

# కిమ్స్ శిఖరలో అత్యాధునిక టెక్నాలజీ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో బోస్టన్ సైంటిఫిక్ సంస్థ రూపొందించిన అధునాతన ఎవివిఐజిఓ + ఐవియుఎస్ కన్సోల్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ సాంకేతిక పరికరం ద్వారా అంతర్గత రక్తనాళాల చిత్రీకరణ (ఇంట్రావాస్క్యులర్ ఇమేజింగ్), ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రంగాల్లో ఒక కీలక అంశాల గురించి తెలుసుకోవచ్చు. ఈ వ్యవస్థను కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, కార్డియాక్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ పర్వతనేని నాగశ్రీ హరిత, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అకుల శివప్రసాద్‌ల ఆధ్వర్యంలో కిమ్స్ శిఖర హాస్పిటల్‌లో ప్రారంభించారు. ఈ వ్యవస్థ రక్తనాళాలలో జరిగే శస్త్రచికిత్సల సమయంలో అత్యద్భుతమైన స్పష్టతతో తక్షణ చిత్రాల ద్వారా వైద్యుల నిర్ణయ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని వారు అన్నారు. 'ఈ సాంకేతికత ద్వారా మేము కేవలం హృద్రోగా లను చికిత్స చేయడమే కాకుండా ఆంధ్ర ప్రదేశ్‌లో హృద్రోగ చికిత్స విధానాన్ని సమూలంగా మార్చుతు న్నామని డాక్టర్ నాగ శ్రీహరిత తెలిపారు. ఈ ముందడుగు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రపంచ స్థాయి, సాంకేతికత ఆధారిత ఆరోగ్య సంరక్షణ సేవలను చేరువ చేయడంపై కిమ్స్ శిఖర హాస్పిటల్ దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తోందన్నారు.

# ఉచిత యోగ శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణంలో స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న, మాచర్ల శ్రీశైలం రోడ్ లో గల స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఉచిత యోగ కార్యక్రమాన్ని మరలా ప్రారంభించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దలు, పట్టణ ప్రథమ పౌరుడు అయినటువంటి మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ హాజరై మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడి యొక్క ఆదేశాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, నిన్నటి రోజున ఘనంగా విశాఖలో అంతర్జాతీయ "యోగా డే" ను నిర్వహించుకున్నామని తెలిపారు . ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి యొక్క స్ఫూర్తితో వారి ఆదేశాలతో యోగా ప్రతి ఇంటికి వెళ్లాలి, ప్రతి వ్యక్తికి వెళ్ళాలి, యోగ భారత్ గా వెలగాలి, ఆరోగ్య భారత్ గా వెలగాలి, యోగాంధ్రగా వెలగాలి, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా వెలగాలి అనే సంకల్పాలను కార్యరూపం దాల్చేందుకు ఆదివారం మెట్టు గోవింద రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత యోగా కార్యక్రమం ఏర్పాటు చేయటం చాలా ఆనందదాయకమని, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని కి విచ్చేసి ప్రతిరోజు యోగాలో పాల్గొని ఆరోగ్య వంతులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. మాచర్ల మరియు పట్టణ ప్రజలకు మెట్టు గోవిందరెడ్డి స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య ,అన్నదాన ఇంకా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని ముఖ్యంగా ఆరోగ్యం కొరకు ఈ ఉచిత యోగా కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా అభినందించదగ్గ విషయం అన్నారు. మే 21వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం ఏడు గంటల నుండి 8 గంటల వరకు నిర్విఘ్నంగా కొనసాగిందని తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి యొక్క ఆదేశాల మేరకు, మే 21వ తేదీ నుండి జూన్ 21 వరకు యోగ మాసంగా ప్రకటించినందున మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు యొక్క ఆదేశాల మేరకు మున్సిపల్ ఆఫీసులో చేయమని మమ్ములను ఆజ్ఞాపించడంతో, మేము ఆ నెల రోజులు అక్కడే, ప్రతిరోజు శిక్షణ ఇచ్చామని తెలిపారు. మరల ఈ ఉచిత యోగ కార్యక్రమాన్ని కొనసాగించే ఉద్దేశంతో 22.06.25 ఆదివారం నుండి ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి ఎనిమిది గంటల వరకు యోగ, ప్రాణామాయం, మెడిటేషన్ ఎప్పటి లాగానే ప్రతిరోజు కొనసాగుతుందని, ఈ కార్యక్రమాన్ని మన మాచర్ల ప్రథమ పౌరుడు మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్ ద్వారా ప్రారంభించుకోవడం మాకు చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా గోవింద రెడ్డి తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ యోగాలో పాల్గొని ఆరోగ్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం మాచర్ల ప్రథమ పౌరుడు, మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ ని యోగా సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు ముత్యాల పాపి రెడ్డి , అందుగుల చంద్రయ్య , పోలిశెట్టి పిచ్చయ్య , షేక్ చినలాలు సాహెబ్ , ఆర్టీసీ ఉద్యోగి శ్రీనివాసరావు , సైదమ్మ, రుక్మిణి ,ఇరువంటి శ్రీనివాసరావు, యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే మాచర్ల ఎస్.కె.బి.ఆర్ కళాశాలలో మెగా జాబ్ మేళా

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:** మాచర్ల పట్టణంలో, వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం, సోమవారం ఎస్. కే. బి.ఆర్ కళాశాల నందు జరిగే మెగా జాబ్ మేళకు, ముఖ్య అతిథులుగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని, జూలకంటి అక్కిరెడ్డి ని ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సాంబేలు శాంతిబాయి శనివారం ఆహ్వానించారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి యువతను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందు ఉంటారని వారి ఆదర్శంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రతిష్టాత్మమైన 15 కంపెనీల ద్వారా 1000 కి పైగా ఉద్యోగాల భర్తీ జరగనున్నట్లు ఆమె తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ మరియు ఉన్నత విద్యార్హతలు కలిగిన నిరుద్యోగ యువతి యువకులు ప్రతి ఒక్కరూ ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చన్నారు. జూన్ 23 వ తారీకు అనగా సోమవారం ఉదయం 9:00 గంటలకు ఈ జాబ్ మేళాలో పాల్గొను అభ్యర్థులు తమ విద్యార్హతల జిరాక్స్ లు, రెజ్యూమ్ తో రావాలని ఆమె తెలియజేశారు. నిరుద్యోగులు ఇంతటి చక్కటి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9885398475లో సంప్రదించాలన్నారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలు అమలు పరచాలి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. నంబూరు గ్రామ మహాసభ ఆదివారం నంబూరు సిపిఐ కార్యాలయం నందు జరిగినది ఈ కార్యక్రమమునకు కొల్లి రంగారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ నంబూరు గ్రామములో నివాసముంటున్న అర్హులైన నిరుపేదలకు మూడు సెంట్లు స్థలాలు సాధించేందుకు పోరాటం చేయడంతో పాటు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలను నెరవేర్చే వరకు నిరంతర పోరాటం కొనసాగించాలని త్రాగునీరు లభ్యత గురించి అలాగే మురుగు డ్రైనేజీ మురుగునీరు పారుదల మరియు వర్షాకాలం ప్రారంభమైనందున రైతు విత్తనం నాటే సమయం వచ్చింది కాబట్టి నకిలీ విత్తనాల బెడద నుండి రైతును నష్టపోకుండా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు తక్షణ చర్యలు చేపట్టే విధంగా గ్రామ కమిటీ చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు అనంతరం మహాసభలో ఏకగ్రీవంగా కూసం నాగిరెడ్డి గ్రామ సిపిఐ కార్యదర్శి గాను ఉప కార్యదర్శిగా భీమవరపు బ్రహ్మారెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం కార్యదర్శి కంజుల విఠల్ రెడ్డి సిహెచ్ పిచ్చేశ్వరరావు నాగరాజు ఆర్దల రామారావు మందాల శ్రీనివాసరెడ్డి షేక్ గౌస్ భీమవరపు వెంకటరెడ్డి సి నాగరాజు అన్నపురెడ్డి వెంకటరెడ్డి బత్తుల మార్క్ తదితరులు పాల్గొన్నారు.గ




# ఏ.పి & తెలంగాణా ప్రభుత్వాలు
# జాబ్ కేలండర్ విషయం ఏంటి?

**చెప్పటానికి చేయడానికి చాలా తేడా ఉంటుంది. ఇన్స్టంట్ ప్రయోజనాలనాశించి చెప్పేస్తారు. తీరా ప్రయోజనాలు పొందిన తర్వాత చేయడానికి నత్తనడకను అనుసరిస్తారు. నిరుద్యోగ నిర్మూలన అనేది ఎన్నికల మానిఫెస్టోలలో ఎవర్‌గ్రీన్ విషయం. ఇది ఎప్పుడూ రాజకీయ నాయకుల ప్రసంగాలలో నానుతూ ఉండాలి. తీరా గెలిచిన తరువాత నిరుద్యోగ నిర్మూలన కాస్తా చివరి ఆప్షన్ అవుతుంది.**

ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తాము గెలిచిన తరువాత బోలెడన్ని ఉద్యోగాలతో కేలండర్ లు అన్నారు. మొదటి ప్రయారిటీ అన్నారు. గెలిచిన తరువాత సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగాల కేలండర్ కొరకు నిరీక్షణలు, పోరాటాలు తప్పడం లేదు. ప్రభుత్వాలు అనేవి ఏ పార్టీల నుండైనా రానీయండి. అన్ని ప్రభుత్వాల వైఖరి ఒక్కటే. వర్షం అనేది అదనులో పదునుగా కురవాలి. అదను తప్పిన తరువాత పడే వర్షం సముద్రం పాలవుతుంది. మనకు ఉపయోగపడదు. ఉద్యోగార్థులకు కూడా ఒక సర్టెన్ పిరియడ్ ఉంటుంది. ఆ తరువాత వారి వయసులు దాటిపోతాయి. ఇది ప్రభుత్వాలు గమనించాలి.

**తెలంగాణ**

తెలంగాణలో ఇంచుమించుగా గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు అన్నింటికి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చేసారు. మరికొన్ని రిక్రూట్‌మెంట్ తుదిదశలో ఉన్నాయి. తదుపరి సుమారు 27వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు రానున్నాయని సమాచారం. అలానే గ్రూప్–4 మరియు గ్రూప్–3 కలిపి ఒకటే రిక్రూట్‌మెంట్ చేయాలనేది తెలంగాణా ప్రభుత్వ ఆలోచనలా ఉన్నది. ఉద్యోగ ఖాళీల వివరాల సేకరణలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర కావస్తున్నా స్పష్టమైన జాబ్ కేలండర్ ప్రకటించడం లేదని నిరుద్యోగులు ఆందోళనలు గట్టిగానే చేస్తున్నారు. నిరుద్యోగులు ఆందోళనలు చేస్తున్నప్పుడల్లా ముఖ్యమంత్రిగారు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో స్పందిస్తున్నారు. ఆంధ్రాలో అయితే ఈ ముచ్చటే లేదు.

తెలంగాణాలో వెనకా ముందు అయినా ఖచ్చితంగా ఉద్యోగ ప్రకటనలు వస్తాయి. అవి కేలండర్ రూపంలో ఉంటే మంచిది. ఫలానా టైమ్‌లో నోటిఫికేషన్ వస్తుంది – పరీక్ష జరుగుతుంది – ఫలితాలు వస్తాయి – ఉద్యోగాలొస్తాయి అన్నదానిలో స్పష్టత ఉంటే యువత సివిల్స్ లాగా కుదురుగా కూర్చొని చదవటానికి అవకాశం ఉంటుంది. అలా కాక ఉద్యోగ ప్రకటనలు వస్తాయి.... వస్తాయి... ఎప్పుడొస్తాయి? అనే ఆకాశగంగ సిద్ధాంతం ఉంటే ఉద్యోగార్థులకు విలువైన కాలహరణం అవుతుంది.

**ఆంధ్రప్రదేశ్ - జనవరిలో కేలండర్....?**

ఆంధ్రప్రదేశ్‌లో కూడా గత ప్రభుత్వం ఇచ్చిన అనేక ఉద్యోగ ప్రకటనలకు పరీక్షలు జరుగుతున్నాయి. ప్రస్తుతం యువత డిఎస్సీ పరీక్షలు రాస్తున్నారు. ఇవన్నీ జులై నెల వరకు ఒక కొలిక్కి తెచ్చి వచ్చే జనవరికి నూతన జాబ్ కేలండర్ ఇచ్చే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగానే గ్రూప్–1 150పోస్టులు మరియు ఎండోమెంట్ 137 పోస్టులు, ఇంకా గ్రూప్–2 కి సంబంధించి రెవిన్యూ పోస్టులు... ఇలా ఎన్నో రాబోయే కేలండర్‌లో ప్రకటిస్తారని ఉద్యోగార్థులు ఆశిస్తున్నారు. ఉన్నత విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్‌గారు గతంలో చేసిన యువగళం యాత్రలో ఇచ్చిన ప్రధాన హామీ ఉద్యోగాల కేలండర్ ప్రకటిస్తామనేది.

అయితే ప్రభుత్వం వచ్చి ఇటీవలే ఒక సంవత్సరం సెలబ్రేషన్స్ జరిగాయి. ఆరువేల ఉద్యోగాలకి పైబడి కానిస్టేబుల్, మెయిన్స్ పరీక్షలు ఇటీవల నిర్వహించారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వానికి ఒక ఖచ్చితమైన కన్సర్న్ ఉన్నది అని అర్థం అవుతున్నది.

**ప్రభుత్వాలు ఉద్యోగాల ప్రకటనల పట్ల ఉద్యోగార్థుల్లో విశ్వసనీయత కల్పించాలి. ఎన్నికలపుడే నోటిఫికేషన్లు అనే ఒక చెడ్డ సంప్రదాయాన్ని వదిలేయాలి. ఏ సంవత్సరానికా సంవత్సరం ఉన్నన్ని ఖాళీలతో నోటిఫికేషన్లు ఇవ్వాలి. వీటిని ముందుగానే కేలండరు రూపంలో ప్రకటించాలి. ఫలానా టైమ్‌లో నోటిఫికేషన్ వస్తుంది, పరీక్ష జరుగుతుంది, ఫలితాలు వస్తాయి, ఉద్యోగాలొస్తాయి అన్నదానిలో స్పష్టత ఉంటే యువత సివిల్స్ లాగా కుదురుగా కూర్చొని చదవటానికి అవకాశం ఉంటుంది.**




అయితే సాధ్యమయినంత త్వరగా జాబ్ కేలండర్ విడుదల చేయాలని, ప్రక్రియ మొత్తం ఒక సంవత్సరంలో పూర్తి చేయాలని యువత కోరుతున్నారు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం కేలండర్ రూపంలోనే ఉద్యోగాల ప్రకటన వచ్చే జనవరికి ఉండవచ్చు. ప్రస్తుతం గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు రిక్రూట్‌మెంట్ ప్రక్రియ వేగంగానే జరుగుతున్నది.

**నమ్మకం కలిగించాలి : -**

ప్రభుత్వాలు ఉద్యోగాల ప్రకటనల పట్ల ఉద్యోగార్థుల్లో విశ్వసనీయత కల్పించాలి. ఈ విశ్వసనీయత ఉద్యోగ ప్రకటనలు వెలువడినప్పటినుండి రిక్రూట్‌మెంట్ పూర్తయ్యేవరకు చూపగలగాలి. సంవత్సరాలకు సంవత్సరాలు ఉద్యోగాల ప్రకటనలకు వేచి చూడాలి అంటే అంత నిగ్రహం, ఓర్పు యువతకు ఉండవు. ఇలా వేచి చూసే పద్ధతి కూడా మంచిది కాదు. ఒక వన్ ఇయర్ ఓకే, సరే రెండు సంవత్సరాలు. కానీ పంచవర్ష ప్రణాళికలలాగా ఐదేసి సంవత్సరాలు పడితే అసలు ఆశే చచ్చిపోతుంది. గొప్ప గొప్ప చదువులు చదివి కూడా పదివేలకు, పదిహేను వేలకు ఉద్యోగాలు చేసుకుంటూ కనీస జీవన ప్రమాణాలు లేకుండా పోతాయి. శక్తియుక్తులుండి కూడా ప్రభుత్వ పథకాలపై ఆధారపడాల్సి వస్తుంది. ఎ.పి.లో పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు కల్పించాలని, ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్యం పరిఢవిల్లాలని అనే కార్యక్రమం (3–పి) జరుగుతోంది. దీనివల్ల ఉద్యోగాలు వస్తాయి. కానీ ఆ ఉద్యోగాలలో ఇచ్చే జీతాలు జీవన ప్రమాణాలను మార్చబడవు. సంవత్సరానికి ఒకసారి, క్రితం సంవత్సరం ఖాళీ అయిన ఉద్యోగాలకు (ఎన్ని ఉంటే అన్ని) ప్రకటనలు ఇస్తే ఇష్టం ఉన్నవారు స్పందిస్తారు. లేకపోతే లేదు. ప్రభుత్వాలు ఈ ఒక్కపని చేస్తే చాలు. కేలండర్ ఇస్తే చాలు. ఎవరయితే కష్టపడి చదువుకుంటారో వాళ్ళకి ఉద్యోగాలు వచ్చేస్తాయి. రాని వాళ్ళు వేరే ఆప్షన్స్ చూసుకుంటారు. ప్రభుత్వంపై ఒత్తిడి ఉండదు.

ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ చిన్న లాజిక్ మిస్సవుతున్నాయి. ఎన్నికలపుడే నోటిఫికేషన్లు అనే ఒక చెడ్డ సంప్రదాయాన్ని వదిలేయాలి. ఏ సంవత్సరానికా సంవత్సరం ఉన్నన్ని ఖాళీలతో నోటిఫికేషన్లు ఇస్తే ప్రభుత్వ బాధ్యత తీరుతుంది. అది కూడా కేలండర్ రూపంలో ఉంటే విశ్వసనీయత పెరుగుతుంది. మనదేశంలోని కొన్ని రాష్ట్రాలు కర్ణాటక, తమిళనాడు ఆల్రెడీ కేలండర్ల ప్రకటనలు జారీ చేస్తూ రిక్రూట్ చేస్తున్నాయి. ఈ బాటలో మన ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎందుకు ప్రయత్నించకూడదు? దీనికి కావల్సిందల్లా ప్రభుత్వాల్లో గట్టి చిత్తశుద్ధి.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జూన్ 2 - జూన్ 8**

- కెనడాలో జరుగనున్న జీ–7 దేశాల శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీమోదీని కెనడా ప్రధాని ఆహ్వానించారు.
- బంగ్లాదేశ్‌లోని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఆ దేశ జాతిపితగా బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ పేరును తొలగించింది
- దక్షిణ కొరియాలో జరిగిన దేశాధ్యక్ష ఎన్నికల్లో లిబరల్ పార్టీ అభ్యర్థి లీజే–మ్యుంగ్ 85 శాతానికిపైగా ఓట్లతో ఘన విజయం సాధించారు
- అవినీతి ఆరోపణల నేపథ్యంలో మంగోలియా ప్రధాని ఓయూన్ ఎర్డెన్ పదవికి రాజీనామా చేశారు.
- ఇటలీలోని సిసిలీలో మంచుతో కప్పబడిన 'మౌంట్ ఎట్నా' అగ్నిపర్వతం విస్ఫోటనం చెందింది.
- హైదరాబాద్ వేదికగా జరిగిన మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ సొంతం చేసుకున్నారు.
- ఉక్రెయిన్ చేపట్టిన 'ఆపరేషన్ స్పైడర్‌వెబ్'కు ప్రతీకారంగా ఉక్రెయిన్‌లోని వివిధ ప్రాంతాలపై రష్యా సేనలు 400కు పైగా డ్రోన్లు, 40కి పైగా క్షిపణులను ప్రయోగించాయి. ఈ దాడుల్లో ఆరుగురు మరణించారు.
- కొవిడ్ కేసుల సంఖ్య పెరుగుతున్నవేళ, వైరస్‌ను ఎదుర్కొనేందుకు అమెరికా పరిశోధకులు 'ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్'ను అభివృద్ధి చేశారు.
- భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగబోయే టెస్టు సిరీస్‌లలో విజేతకు ఇచ్చే ట్రోఫీ పేరు ఇక నుంచి టెండూల్కర్–అండర్సన్ ట్రోఫీగా మారనుంది.
- ప్రతిష్టాత్మక ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను అమెరికా యువ సంచలనం కోకో గాఫ్ గెలుచుకుంది.

## జాతీయం

**జూన్ 2 - జూన్ 8**

- జమ్ము–శ్రీనగర్‌ను అనుసంధానం చేసేందుకు ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సింగిల్ ఆర్చ్ రైల్వే వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.
- ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
- అమర్‌నాథ్ యాత్రను ఈ ఏడాది జులై 3 నుంచి ఆగస్టు 9 వరకు కేవలం 38 రోజులు మాత్రమే నిర్వహించేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది.
- బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఆర్సీబీ విజయోత్సవ సంబరంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతిచెందారు.
- త్రివిధ దళాలకు ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటించిన రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలను ప్రదానం చేశారు.
- బీటెక్ ఫస్టియర్ అడ్మిషన్లను ఆగస్టు 14లోపు ముగించాలని అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) ఆదేశించింది
- అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్‌లో ఆర్సీబీ.. ఆరు పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. 18 ఏండ్ల విరామం తర్వాత జూన్ 3, 2025న ఆర్సీబీ తొలిసారి ఐపీఎల్ ట్రోఫీని సగర్వంగా ముద్దాడింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు రూ.20 కోట్ల ప్రైజ్ మనీని, రన్నరప్ పంజాబ్ కింగ్స్‌కు రూ. 12.5 కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది.

ఫెయిర్ ప్లే అవార్డు (చెన్నై సూపర్ కింగ్స్) రూ. 10లక్షలు
ప్రసిద్ధ్ కృష్ణ (పర్పుల్ క్యాప్) రూ. 10లక్షలు
సాయి సుదర్శన్ (ఆరెంజ్ క్యాప్) రూ. 10లక్షలు
సూర్యకుమార్ యాదవ్ (మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ ఆఫ్ ది సీజన్) రూ. 15లక్షలు.

# నేడు అమరావతిలో సుపరిపాలనలో తొలి అడుగు

**సమావేశానికి ఏర్పాట్లు పూర్తి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు సుపరిపాలనలో తొలిఅడుగు పేరిట రాష్ట్ర సచివాలయం వెనుక వైపు సోమవారం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, శాఖాధి పతులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు, కూటమి నేతలు ఎంపి, ఎంఎల్ఏ, ఎంఎల్సిలు తదితరులు పెద్ద ఎత్తున ఈకార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధిపై చర్చించడం తోపాటు భవిష్యత్ కార్యాచరణపై ఈసమావేశంలో సియం నేతృత్వంలో విస్తృతంగా చర్చించనున్నారు. అంతేగాక స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికపై కూడా ఈసమావేశంలో చర్చించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే దాదాపు పూర్తయ్యాయి. జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితో కలిసి పరిశీలించారు. ప్రధాన వేదిక, సమావేశ ప్రాంగణంలో సిటింగ్ ఏర్పాట్లు, లైటింగ్, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. రెగ్యులర్ గా జరిగే సమావేశాలకు భిన్నంగా సుపరిపాలనలో తొలి అడుగు సమావేశం జరగనుంది. మొత్తం సమావేశ ప్రాంగణంలో ప్రత్యేకంగా రౌండ్ టేబుళ్ళను ఏర్పాటు చేశారు. ఈటేబుళ్ళ వద్ద జిల్లాల వారీగా ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి కూర్చుని ఆయా నియోజకవర్గాల్లో ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి, భవిష్యత్ లో చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రణాళికలపై విస్తృతంగా చర్చిస్తారు. అంతేగాక వికసిత్ భారత్ లో భాగంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక అమలు ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టబోయే ప్రణాళికలపై విస్తృతంగా చర్చిస్తారు. సమావేశం అనంతరం అందరితో కలిసి సియం భోజనం చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. సమావేశంలో పాల్గొనే ప్రతినిధులు కూర్చునేందుకు ప్రధాన వేదికతో కూడిన రౌండ్ టేబుళ్ళతో సభా ప్రాంగణం సిద్ధమైంది. దానిని ఆనుకుని సమావేశానికి వచ్చిన సియం, డిప్యూటీ సీఎం సియం సహా ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు రాత్రి భోజనం చేసేందుకు మరో ప్రాంగణం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈకార్యక్రమంలో ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ వెంట గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జెసి భార్గవ్ తేజ్, రాష్ట్ర ప్రణాళికా శాఖ సంయుక్త కార్యదర్శి అనంత శంకర్, గుంటూరు ఆర్డిఓ శ్రీనివాస రావు, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ మోహన్ రావు, సిఆర్?ఏ ఎస్ఇ ధనుంజయ్, గుంటూరు డిఎఫ్ఓ శ్రీనివాస రెడ్డి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777


# మహిళ ఆర్థిక ప్రగతికి చేయూత అభినందనీయం

**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ - టీడీపీ నేత ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మహిళల ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించడం అభినందనీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరులోని కాపు కల్యాణ మండపంలో ఆదివారం టీడీపీ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఎస్సై బట్టా ప్రసాద్ యాదవ్, కోటేశ్వరమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వయంవృద్ధి సాధించేందుకు కూటమి ప్రభుత్వం అనేక ఉపాధి కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడును ఆదర్శంగా తీసుకుని బట్టా ప్రసాద్, కోటేశ్వరమ్మ దంపతులు 35 మందికి కుట్టుమిషన్లు అందించడం గొప్ప విషయమన్నారు. కుట్టుమిషన్లు అందుకున్న మహిళలు వీటిని సద్వినియోగం చేసుకుని కుటుంబానికి వెన్నుదన్నుగా నిలవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ ఇప్పటికే 80 శాతం అమలు చేశామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏడాది కాలంలో కనీవినీ ఎరుగని ప్రగతికి బాటలు వేశామని, ఇది కూటమి ప్రభుత్వ ఘనత అని చెప్పారు. మహిళల అభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి బాటలు పరిచింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసి, వారి జీవనోపాధుల మెరుగుదలకు బీజం వేశారని తెలిపారు. ఇప్పుడు డ్వాక్రా సంఘాల ద్వారా లక్షల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని చెప్పారు.

# ఉన్మాది కంటే ఘోరంగా జగన్ చర్యలు

**▸ భజమెత్తిన- ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ ▸ కార్యకర్తల ప్రాణాలు... గడ్డిపోచతో సమానం!**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డిలో ప్రచార్భాటమే తప్ప ఎక్కడ మానవీయ విలువలు ఏ కోణంలోనూ లేవనే విషయం మరోసారి రుజువైందని, నిబంధనలకు విరుద్ధంగా వందలాది వాహనాలతో బలప్రదర్శన చేపట్టి ఇద్దరు వ్యక్తులను బలితీసుకున్నాడని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆదివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సత్తెనపల్లి పర్యటనలో వంద మందికి మాత్రమే అనుమతి ఇస్తామని పోలీసులు చెప్పినప్పటికీ వందలాది వాహనాలతో, వేలాది మంది కార్యకర్తలతో తరలివచ్చి అమాయకులైన ఇద్దరి ప్రాణాలు తీశారని మండిపడ్డారు. కార్యకర్తల ప్రాణాలంటే గడ్డిపోచతో సమానంగా చూసే జగన్... సొంత కార్యకర్త సింగయ్యను కారుతో తొక్కించుకుంటూ పోవడం దారుణమన్నారు. చనిపోయిన కార్యకర్తలను ఏమాత్రం పట్టించుకోకుండా రాజకీయలబ్ధి కోసం యాత్ర కొనసాగించడం దుర్మార్గమన్నారు. తన కాన్వాయ్ లో గాయపడి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న కార్యకర్తల ప్రాణాలు గాలికి వదిలేసి... జగన్ శవాల్ని మాత్రమే పరామర్శిస్తారా? క్షతగాత్రుల ప్రాణాలు కాపాడారా? పరామర్శకు వేలాది మంది సమీకరణలెందుకు? మద్యం దోపిడీ డబ్బులు వెదజల్లి... వేలాది మంది ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, రేషన్ బియ్యం, ఎర్రచందనం మాఫియా గ్యాంగుల అనుచరుల్ని సమీకరించి మృతుల పరామర్శలో "సీఎం సీఎం" అంటూ అరిపించుకోవడం ఉన్మాదం కాదా? నిజంగా మృతుని కుటుంబాన్ని పరామర్శించడం కోసమే అయితే... పోలీసుల నిబంధనలు పాటించి



వుంటే రెండు నిండు ప్రాణాలు పోయేవి కాదు కాదా? జగన్ స్వార్థ రాజకీయం కోసం ఇంకా ఎంత మంది ప్రాణాలు తీస్తారు? అలజడి సృష్టించి ట్రాఫిక్ కు అడ్డు తగులుతూ ప్రయాణికుల్ని, ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. శాంతిభద్రతలు కాపాడే పోలీసులపై ఎందుకు దౌర్జన్యం చేయడం? ఎదురొస్తే తొక్కి పడేస్తామని 2029లో అధికారంలోకి వచ్చి జాతరలో బల్లినట్లు రఫరఫా నరికేస్తామని ఫ్లెక్సీలు ప్రదర్శించడం ఉన్మాదం కాక మరేమిటి? ఇది చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం కాదా? రెంటపాళ్ల పర్యటన వేళ వైసీపీ కార్యకర్తలు సైతం రెచ్చిపోయి అనుచిత వ్యాఖ్యలతో కూడిన పోస్టర్లు ప్రదర్శిస్తూ హల్ చేయడం చూస్తే... యథా అధినేత.. తథా నాయకులు, కార్యకర్తలు అనేవిధంగా తయారైయ్యారని, సైకోలను తయారు చేసే ఫ్యాక్టరీగా వైసీపీ మారిందని ధ్వజమెత్తారు. ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా వైసీపీ పద్ధతి మారడం లేదని, ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఏడాది క్రితం బెట్టింగ్ కారణంగా అప్పులపాలై ఆత్మహత్యకు పాల్పడిన వైసీపీ నాయకుడు నాగమల్లేశ్వరరావు విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్న జగన్... కూటమి ప్రభుత్వం వల్లే నాగమల్లేశ్వరరావు చనిపోయాడని ప్రచారం చేయడం, అత్యంత జుగుప్సాకరంగా కులాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం అతనిలోని సైకో ఇజానికి నిదర్శనమన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఎక్కడ పర్యటిస్తే అక్కడ గొడవలకు ప్రోత్సహిస్తూ రాష్ట్రాన్ని గత ఐదు సంవత్సరాల మాదిరిగా తయారు చేయాలని చూస్తున్నాడని, ఇటీవల తెనాలిలో గంజాయి బ్యాచ్ పరామర్శించడమే కాకుండా... పొదిలి వెళ్లి పొగకు రైతుల పరామర్శ పేరుతో మహిళలపై దాడి చేయించారు. రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని జగన్ యత్నిస్తున్నారని, కుట్రపూరిత కార్యక్రమాలు చేపడుతూ... పరామర్శల పేరుతో రాజకీయ యాత్రలు చేస్తున్నారని అన్నారు. జగన్‌కు ప్రజాస్వామ్యంపై ఏమాత్రం గౌరవం లేదని, రాజకీయ నాయకుడికి ఉండాల్సిన ఒక్క లక్షణం కూడా జగన్‌లో లేదన్నారు. ఎప్పుడో జరిగిన ఘటనల్ని కూడా ఇప్పుడు తన రాజకీయాలకు వాడుకుంటున్న జగన్... తన హయాంలో తన నియంతృత్వ, రాక్షస పాలనకు బలైన వారి కుటుంబాలు గుర్తుకు రాకపోవడం విచారకరమన్నారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య.. కోడికత్తి శ్రీను.. డాక్టర్ సుధాకర్.. అబ్దుల్ సలాం కుటుంబాలు ఎందుకు గుర్తులేవు? అని మోహనకృష్ణ నిలదీశారు. జగన్ ప్రతి ఆలోచన.. ప్రతి అడుగు... ప్రతి చర్య ఆయన కుట్ర రాజకీయాల్లో భాగమేనని, ఎప్పుడు ఏది తనకు.. తన రాజకీయానికి పనికొస్తుందో దాన్నే ఆయన తన స్వార్థానికి వాడుకునే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. తన అతి ప్రవర్తనతో ఇద్దరిని బలితీసుకున్న జగన్‌పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని మోహనకృష్ణ డిమాండ్ చేశారు.

# నేడు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** నేడు గుంటూరు నగర పాలక సంస్థలో నగర ప్రజల సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ పోలీస్ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తా రు, అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారంతఃఈ ప్రకటనలో తెలిపారు.